విజేతలతో మేయర్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రీమేఘారెడ్డి

కళాత్మకత వెలికితీతకు ముగ్గుల పోటీలు దోహదం

● పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డి

మోత్కూరు, జనవరి 14 : మహిళల్లోని కళాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలు దోహద పడుతాయని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘా రెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని ప్రజా భారతీ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఇండ్ల ముంగిట్లో ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రథమ బహుమతి మన్నె సౌభాగ్య, ద్వితీయ జంపాల ఉమామహేశ్వరీ, తృతీయ ఎంపల్ల రమ్యారెడ్డి పొందారు. వారితో పాటు మరో 22 మంది యువతులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజా భారతి అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య, మిషన్ భగీరథ డీఈ మర్రి శాంత కుమారి, దాత అల్లాడి సోమేశ్వర్, ప్రతినిధులు మర్రి జయశ్రీ, ఎస్ఎన్‌చారి, వెంకటేశ్వర్లు, యాదగిరి, రాజు, మత్సగిరి, మనోహర్, రాంప్రసాద్, బాబుచారి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులను అందజేస్తున్న జడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి

బీబీనగర్ : మండల కేంద్రంలో బ్రాహ్మణపల్లి రోడ్డు ఆవరణలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మంగ అశోక్, ప్రసాద్, కట్ట రాజేంద్రప్రసాద్, రఘు, కట్ట నరేశ్, చంద్రగిరి సురేశ్, కమలాకర్, రాజశేఖర్, వినోద్, అనిల్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని పుట్టపాకలో ఎస్ఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు, వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ముగిశాయి. ఈ సంధర్భంగా విజేతలకు డీవైఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐతగోని విజయ్, ఎంపీటీసీ మర్రి వసంతరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు, పానుగుల నాగమణి, ఉప సర్పంచ్ వర్కల చంద్రశేఖర్, పిట్ట రాములు, ఐతరాజు గాలయ్య, అమరేందర్, జయమ్మ, లాలయ్య పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న డీవైఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి విజయ్, ఎంపీటీసీ వసంత

ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు

అయ్యప్పస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 14 : పట్టణంలో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఆలయం నుంచి అయ్యప్ప స్వామిని పూలరథంపై ప్రధాన వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం గౌరవాధ్యక్షుడు రాపోలు రామచంద్రం. గురు స్వాములు గంగాపురం వెంకటేశ్, బొడిగె బాబు, ఎన్నం శివకుమార్, భారత లవకుమార్, చిలివేరు బాలనరసింహ, జల్లా వెంకటేశ్, ఆడపు అరవింద్, పగిడిమర్రి రాజు, ఆడెపు రాము, వేముల శ్రీనివాస్, సూరపల్లి శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

భువనగిరిలో భోగి మంటలు వేస్తున్న ప్రజలు

తుర్కపల్లిలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు

చౌటుప్పల్‌లోని హనుమాన్ నగర్‌లో ..

ఆత్మకూరు(ఎం)లో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు

భోగి సంబురాలు

● అలరించిన ముగ్గుల పోటీలు ● భోగి మంటలు వేసిన యువత

భువనగిరి కలెక్టరేట్, జనవరి 14 : జిల్లా వ్యాప్తంగా ఆదివారం భోగి సంబురాలను ప్రజలు ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. వేకువజామునే లేచి ఇండ్ల ముందు రంగవల్లులను తీర్చిదిద్దారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా రంగు రంగుల ముగ్గులు దర్శనమిచ్చాయి. యువత పతంగులను ఎగురవేస్తూ కేరింతలు కొడుతూ ఆనందాలను పంచుకున్నారు. తమ ఇండ్లల్లోని పాత సామగ్రిని భోగి మంటలు వేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన సంక్రాంతి సంబురాల కార్యక్రమాలు భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో విశేషంగా ఆకర్షించాయి.

గుండాల : పాచిల్లలో..

భువనగిరి కలెక్టరేట్ : రాయగిరిలో..

రాజాపేటలో బసవన్నకు పూజలు చేస్తున్న దంపతులు

భూదాన్‌పోచంపల్లిలో..

ఆలేరు రూరల్ : కొలనుపాకలో వాకిట్లో గొబ్బెమ్మలు పెడుతున్న మహిళలు

కేటీఆర్‌ను విమర్శించే స్థాయి అయిలయ్యకు లేదు

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, జనవరి 14 : హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన మాజీ మంత్రి కేటీఆర్, మారుమూల గ్రామాలకు సాగుజలాలు అందించిన మాజీ మంత్రి హరీశ్‌రావును విమర్శించే స్థాయి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1.8 శాతం ఓట్ల తేడాతోనే బీఆర్ఎస్ ఓటమి పాలైందని, ఇప్పటికీ ప్రజలకు కేసీఆర్‌పైనే నమ్మకం ఉందన్నారు. కేసీఆర్ అధికారం కోల్పోవడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రూ.2లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతు బంధును కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని సూచించారు. రూపాయి కూడా లేని బీర్ల అయిలయ్యకు కోట్ల డబ్బులు ఎలా వచ్చాయో పునరాలోచన చేసుకోవాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఉక్కు సంకల్పంతో యాదగిరిగుట్టను అభివృద్ధిని చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ దయతోనే రియల్ వ్యాపారం చేస్తూ బీర్ల అయిలయ్య కోట్లకు పడగలెత్తారన్నారు. బీఆర్ఎస్ అంతర్గత విషయాలపై బీర్ల మాట్లాడడం అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్‌రావు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి జోలికొస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో చొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

వాలీబాల్ పోటీలు ప్రారంభం

చౌటుప్పల్‌రూరల్,జనవరి 14 : సంక్రాంతి సందర్భంగామండలంలోని జైకేసారంలో డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలను చౌటుప్పల్ సీఐ దేవేందర్ ప్రారంభించారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, యువత సెల్‌ఫోన్‌ను వదిలి పిజికల్ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, ఉపాధ్యక్షుడు పల్లె మధు కృష్ణ, నాయకులు రాగీరు కిష్టయ్య, బొడిగె లింగస్వామి, పొట్ట శ్రీనివాస్,తుపాకుల సాయి, దొడ్డి లింగస్వామి, పాలమాకుల రాకేశ్,బోదాసు నరేశ్,అన్నం రాముడు, పోట్ట సుందర్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 14 : మండలంలోని కమలానగర్, ఇంద్రియాలలో ఆదివారం పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి అలివేలు, ప్రోగ్రాం ఆఫీసర్స్ సాయివర్ధన్, వి.జ్యోతి, అధ్యాపకులు అనసూయ, మొగిలిపాక మహేశ్, శివకుమార్, అరవింద్, అరుణ్, మధు, శివ,చరణ్, అక్షయ్, నవ కార్తీక్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 14 : గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ పరిధిలోని రాయగిరిలో ఆదివారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయగిరిలోని మల్లన్నగుడి సమీపంలో భిక్షాటన చేసుకుని జీవనం సాగించే వ్యక్తి చనిపోయినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. 35-30 మధ్య వయస్సు ఉంటుందని రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపారు. ఆచూకీ తెలిస్తే 8712662472, 8712662733 నంబర్లను సంప్రదించాలని కోరారు.

హైవేపై తగ్గిన ట్రాఫిక్ రద్దీ

చౌటుప్పల్ పట్టణంలో తగ్గిన వాహనాల రద్దీ

చౌటుప్పల్, జనవరి14 : హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయరహదారిపై ఆదివారం వాహనాల రద్దీ తగ్గింది. సంక్రాంతి పర్వదినానికి రాజధాని నుంచి పల్లెబాట పట్టిన ప్రయాణికులతో రెండ్రోజులుగా నెలకొన్న రద్దీ మూడో రోజు తగ్గుముఖం పట్టింది. ఆదివారం భోగి పండుగ కావడంతో ముందు రోజు సొంతూర్లకు చేరుకున్నారు. దాంతో రహదారులు దాదాపుగా నిర్మానూష్యంగా మారాయి. చౌటుప్పల్‌తో పాటు పంతంగి టోల్‌ప్లాజా వద్ద కూడా ఇదే పరిస్థితి. ఈ రహదారిపై రెండ్రోజులు కలిపి 1.45 లక్షల వాహనాలు ప్రయాణించినట్లు సమాచారం. అదే సాధారణ రోజుల్లో ఈ టోల్‌ప్లాజా నుంచి 35వేలు మాత్రమే వెళ్తుంటాయి. శుభకార్యాలు, వీకెండ్ రోజుల్లో అదనంగా మరో 5వేలకు పైగా వాహనాలు వెళ్తుంటాయి. పండుగ నేపథ్యంలో రెట్టింపునకు పైగా వాహనాలు వెళ్లాయి.

పంతంగి టోల్‌ప్లాజా వద్ద..

స్వయం ఉపాధిని పెంపొదించుకోవాలి

రామన్నపేట, జనవరి 14 : మహిళలు స్వయం ఉపాధిని పెంపొదించుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్‌కే చాంద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో హంస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో శిక్షణ పొందిన మహిళలకు ఆయన కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఆయన వెంట దండిగ నర్సింహ, మోటె లక్ష్మణ్, భారతి ఉన్నారు.

కంఠమహేశ్వరుడికి బోనాలు

మోత్కూరులో కంఠమహేశ్వస్వామికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

మోత్కూరు, జనవరి 14 : మున్సిపాలిటీ కేంద్రంలో కంఠమహేశ్వరస్వామికి, పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. మహిళలు పెద్ద ఎత్తున స్వామి, అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజా భారతీ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో శ్రీరామ అక్షింతలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 14 : మండలంలోని శివారెడ్డిగూడెంలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలను ఊరేగించి ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొక్క అమృతాధర్మారెడ్డి, రైతు విభాగం మండలాధ్యక్షుడు వారాల రామచంద్రారెడ్డి, బొక్క మల్లారెడ్డి, పిసర్ల నర్సిరెడ్డి, కృష్ణస్వామి, నిమ్మల గడ్డ వెంకట్‌రెడ్డి, వాకిటి మల్లారెడ్డి, చిలుకల మల్లేశ్, సత్యనారాయణ, శ్రీనివాస్, లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని గంధమల్లలో అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాగర్ల వాణి, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, మినారపు కనకయ్య, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లి, మైసిరెడ్డిపల్లి, తిరుమలగిరి, కాజీపేటలో ఆదివారం సాయిధత్త పీఠాధిపతి రామానంద ప్రభూజీ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాంరెడ్డి, మల్లేశ్ కొండల్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. మండలంలోని ముశిపట్ల, పాలడుగు, దత్తప్పగూడెం, బుజిలాపురం, పొడిచేడు, అనాజిపురం, పాటిమట్లలో ఇంటింటికీ అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, శేఖర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారంలో గడపగడపకూ అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ చేశారు. ముందుగా ఆంజనేయ స్వామి భజన బృదం ఆధ్వర్యంలో పురవీధులలో తిరుగుతూ అక్షింతల వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జెల్ల మార్కండేయ, గోగు సత్యనారాయణ, అంతటి మల్లేశం, కూనూరు శ్రీనివాస్, బొడ్డుపల్లి లింగయ్య, రచ్చ ఆనంద్, పాండు రంగాచారి, చెరుకు సత్తయ్య, బొడ్డుపల్లి మల్లేశం పాల్గొన్నారు.

గౌస్‌కొండ చెరువులో చేపలు చోరీ

భూదాన్ పోచంపల్లి, జనవరి 14 : మండలంలోని గౌస్‌కొండ గ్రామ చెరువులో చేపలు లూటీకి గురయ్యాయి. నిందితుల్లో ఒకడిని మత్స్యకారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ సురేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గౌస్‌కొండ గ్రామంలో మత్స్యకారులు శనివారం రాత్రి 11 గంటల వరకు చెరువు వద్ద కాపలా ఉండి ఇంటికి వెళ్లారు. తిరిగి ఒంటిగంటకు మత్స్యకారుడు కానుగు పోచయ్య చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువులో వలలతో కొంతమంది వ్యక్తులు కనిపించారు. వెంటనే తోటి మత్స్యకారులకు సమాచారం అందించగా అంతా చెరువు వద్దకు చేరుకున్నారు. వారిని చూసిన దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటికే దొంగలు రెండు కింటాళ్ల చేపలను పట్టుకుని తాము వచ్చిన బొలెరో వాహనంలో నింపారు. బొలెరో వాహన డ్రైవర్‌ను, వలలు, వాహనాన్ని మత్స్యకారులు పోలీసులకు అప్పగించారు. డ్రైవర్‌ను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలానికి చెందిన ఇంద్రవెల్లి శ్రవణ్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

ELECTION COMMISSION OF INDIA

REVISION OF ELECTORAL ROLLS FOR WARANGAL-KHAMMAM-NALGONDA GRADUATES' CONSTITUENCY OF TELANGANA LEGISLATIVE COUNCIL

Notice under rule 31(4) of the Registration of Electors Rules, 1960

In pursuance of rule 31 (4) of the Registration of Electors Rules, 1960, the Electoral Registration Officer of Warangal-Khammam-Nalgonda Graduates Constituency vide his notice dated: 30th December, 2023, called upon every person entitled to be registered in the electoral roll of the relevant Graduates constituency mentioned above, to send to, or deliver at, his office on or before 06.02.2024 (ie., the last date of receipt of applications) application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule of the said notice published in the edition dated 30th December, 2023 of (1) Eenadu, (2) Sakshi and (3) The New Indian Express News Papers.

All the above mentioned persons may submit their applications in Form-18 on or before 06.02.2024 (ie., the last date of receipt of applications), if not already done.

The said details are also available in the official website of the Chief Electoral Offficer, Telangana at https://ceotelangana.nic.in

Sd/-
Electoral Registration Officer
Warangal-Khammam-Nalgonda Graduates'Constituency &
Additional Collector Nalgonda